**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 86 | volume: 1, Issue:86 | శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## జన నాయక్ కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని మోదీ భేటీ



భారత రత్న, జన నాయక్ కర్పూరీ ఠాకూర్ జయంతి సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కర్పూరీ ఠాకూర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులతో గడిపిన సమయం తనకు మరువలేనిదని ట్వీట్ చేశారు. "భారత రత్న జననాయక్ కర్పూరీ ఠాకూర్ జీ సమాజంలోని వెనుకబడిన మరియు అణగారిన వర్గాల బలమైన గళంగా ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను కలుసుకునే అవకాశం నాకు అవిస్మరణీయంగా ఉంటుంది," అని ప్రధాని తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన కర్పూరీ ఠాకూర్, తన జీవితాన్ని సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. ఆయన పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారు. ముఖ్యంగా వెనుకబడిన కులాలు, బడుగు బలహీన వర్గాల విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న'ను ప్రకటించింది. ప్రధానమంత్రి మోదీ కర్పూరీ ఠాకూర్ కుటుంబ సభ్యులతో భేటీ అయిన సందర్భంగా, వారికి పుష్పగుచ్ఛం అందించి, కొంత సమయం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలను కూడా ప్రధాని తన ట్వీట్‌లో పంచుకున్నారు. ఈ చిత్రాలలో ప్రధాని మోదీ, కర్పూరీ ఠాకూర్ కుమారుడు మరియు కుటుంబంలోని ఇతర సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ చేపట్టిన ఈ చర్య, కర్పూరీ ఠాకూర్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, సామాజిక న్యాయం పట్ల తమ ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించింది. కర్పూరీ ఠాకూర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

## భారత సరిహద్దు దగ్గర కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మిస్తున్న చైనా



న్యూఢిల్లీ :భారతదేశ సరిహద్దు సమీపంలో చైనా కొత్తగా వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మిస్తున్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఈ నిర్మాణాలు 2020లో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన ప్రాంతానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. చైనా ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని టిబెట్‌లోని పాంగోంగ్ సరస్సు తూర్పు భాగం ఒడ్డున నిర్మిస్తున్నది. ఈ స్థావరంలో కమాండ్ అండ్ కంట్రోల్ భవనాలు, బ్యారక్‌లు, రక్షణ వాహనాల కోసం షెడ్‌లు, మందుగుండు సామగ్రి నిల్వ ప్రాంతాలు, రాడార్ స్థావరాలు వంటి నిర్మాణాలు ఉన్నట్లు సమాచారం. వైమానిక రక్షణలో భాగంగా చైనా క్షిపణులు ప్రయోగించే ట్రాన్స్‌పోర్టర్ ఎరెక్టర్ లాంచర్ వాహనాల కోసం ముడుచుకునే పైకప్పులతో బంకర్లను నిర్మిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనాకు చెందిన దీర్ఘ శ్రేణి హెచ్‌క్యూ 9 సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణి వంటి వ్యవస్థలను దాచడం, వాటికి రక్షణ కల్పించడం కోసం ఈ కాంక్రీట్ షెల్టర్లను చైనా నిర్మించినట్లు నిఘా అధికారులు భావిస్తున్నారు.- అమెరికన్ సంస్థ గుర్తింపు:భారత సరిహద్దులో చైనా నిర్మిస్తున్న ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని తొలుత అమెరికాకు చెందిన జియో ఇంటెలిజెన్స్ సంస్థ ఆల్‌సోర్స్ అనాలిసిస్ పరిశోధకులు గుర్తించారు. అలాగే గార్ కౌంటీ వద్ద ఉన్న మరో కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా ఈ సంస్థ పసిగట్టింది. ఇది ఎల్‌ఏసీకి (వాస్తవ నియంత్రణ రేఖ) సుమారు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

## ఐక్యరాజ్య సమితి 80వ వార్షికోత్సవం

- పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన విదేశాంగ మంత్రి జైశంకర్...
- ఐరాస ఆదర్శాలకు భారతదేశం నిబద్ధత...

న్యూ ఢిల్లీ ఐక్యరాజ్య సమితి 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ శుక్రవారం న్యూ ఢిల్లీలో ఒక ప్రత్యేక స్మారక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన బహుళపక్షవాద సంస్కరణ మరియు అంతర్జాతీయ సహకారం ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.- శాంతి ఆవశ్యకతను చాటిన స్టాంప్ రూపకల్పన:ఈ స్మారక స్టాంప్‌ను డిజైన్ చేయడానికి ఇండియా పోస్ట్ ఆఫీస్ నిర్వహించిన బహిరంగ పోటీ విజయవంతమైనందుకు మంత్రి జైశంకర్ వారిని అభినందించారు. ఈ స్టాంప్ ఆవిష్కరణ గురించి ట్వీట్ చేస్తూ, "ఈ స్టాంప్ సంఘర్షణల కాలంలో శాంతి యొక్క ఆవశ్యకతను సరిగ్గా తెలియజేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టల్ స్టాంప్ అంతర్జాతీయ సమాజంలో శాంతిని నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి పాత్ర యొక్క ప్రాముఖ్యతను దృశ్యమానం చేస్తుంది.

## బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు మరణించడంపై ఆయన సంతాపం తెలిపారు. మరణించిన కుటుంబాలకు ఆయన తన తీవ్ర సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం తమ అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తమై, ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం, అవసరమైన సహాయ చర్యలు తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ అధికారులకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర అధికారులను ఆయన ఆదేశించారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు డీజీపీ లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన, సహాయక చర్యల కోసం తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన మరియు గాయపడిన ప్రయాణికులలో తెలంగాణకు చెందిన వారు ఉన్నారేమో తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకున్నారు.

## లాంగేవాలా యుద్ధ స్మారకం వద్ద అమరవీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు




రాజస్థాన్ 1971 యుద్ధంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజస్థాన్‌లోని లాంగేవాలా యుద్ధ స్మారకం వద్ద నివాళులర్పించారు. "రాజస్థాన్‌లోని లాంగేవాలా యుద్ధ స్మారకం వద్ద 1971 యుద్ధ సమయంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన సైనికులకు నివాళులర్పించాను," అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన అమరవీరుల త్యాగాన్ని స్మరించుకున్నారు. లాంగేవాలా యుద్ధ స్మారకం 1971లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో అత్యంత కీలకమైన లాంగేవాలా యుద్ధం జరిగిన ప్రాంతంలో ఉంది. ఈ యుద్ధంలో భారత సైన్యం, ముఖ్యంగా కొద్దిమంది పంజాబ్ రెజిమెంట్ సైనికులు మరియు భారత వైమానిక దళం మద్దతుతో, పాకిస్తాన్ యొక్క భారీ దళాలను ధైర్యంగా ఎదుర్కొని, ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ విజయం భారత రక్షణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. రక్షణ మంత్రి ఈ ప్రదేశాన్ని సందర్శించడం, సైనికుల త్యాగానికి ఇస్తున్న గౌరవానికి చిహ్నంగా పరిగణించబడుతోంది.

## గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట

- రూ. 74.43 కోట్ల నిధులు మంజూరు...
- రూ. 74.43 కోట్ల నిధులతో కొత్త రహదారులు...
- గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా ములుగు జిల్లా సహా పలు జిల్లాల్లో గ్రామీణ రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఈ దఫా మొత్తం రూ. 74.43 కోట్ల నిధులతో 32 కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని పల్లె ప్రాంతాల అభివృద్ధి లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది.పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ రహదారులు పల్లె ప్రజల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కొత్త రహదారుల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా మరింత బలపడుతుందని ఆమె స్పష్టం చేశారు. పల్లెల మధ్య అనుసంధానం పెరగడం వల్ల, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించగలరని, దీనివల్ల విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి వర్గాలకు కూడా ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని ఆమె తెలిపారు.

## కర్నూలు బస్సు ప్రమాదంపై
### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్, అక్టోబర్ 24

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఈరోజు తెల్లవారుజామున కర్నూలు సమీపంలో ప్రమాదానికి గురి కావడంపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు ధైర్యం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా, ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు.

## హైదరాబాద్ ఉప్పల్‌లో పట్టపగలే చైన్ స్నాచింగ్



- దొంగను పట్టుకున్న స్థానికులు...
- ఉప్పల్ సెవెన్ హిల్స్ కాలనీలో కలకలం...

హైదరాబాద్ :హైదరాబాద్‌లోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. సెవెన్ హిల్స్ కాలనీలో పట్టపగలే ఓ మహిళ మెడలోంచి గొలుసు లాక్కెళ్లేందుకు ప్రయత్నించిన దొంగను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఈ మొత్తం ఘటన సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. వివరాల్లోకి వెళితే, సెవెన్ హిల్స్ కాలనీలో ఓ మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా, ఆమెను వెంబడించిన దుండగుడు అదును చూసి మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో తేరుకున్న మహిళ గట్టిగా కేకలు వేసింది.
- దొంగను వెంబడించి పట్టుకున్న స్థానికులు

మహిళ అరుపులు విన్న వెంటనే అప్రమత్తమైన స్థానికులు, చుట్టుపక్కల వారు వెంటనే స్పందించారు. పారిపోతున్న దొంగను వెంబడించి, కొంత దూరంలోనే అతడిని సాహసోపేతంగా పట్టుకున్నారు. అనంతరం ఆగ్రహంతో అతడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పట్టపగలే ఇలాంటి ఘటనలు జరగడంతో స్థానికులు తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేము



**-డిఎస్పీ సైదా...**

**జహీరాబాద్, అక్టోబర్ 24 (మన వార్త):** విధి నిర్వహణలో అమరులైన పోలీసులు చేసిన సేవలను మరువ లేనివని జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల గురుజువాడ గ్రామ నివాసి కీర్తి శేషులు కానిస్టేబుల్ జంగంగారి సురేష్ నివాసానికి గురువారం డిఎస్పీ సైదా నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం వెళ్ళి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జంగంగారి సురేష్ గతంలో విధి నిర్వహనలో దుండగుల దాడిలో వీర మరణం చెందారని, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగం పోలీసు శాఖ మరువ లేనిదని డిఎస్పి పేర్కొన్నారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల యోగక్షేమాన్ని డిఎస్పీ ఆయన తల్లి తండ్రులను అడిగి తెలుసుకున్నారు. అమరుడి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోహీర్ ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట జూదారులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ సుజిత్



**జహీరాబాద్, అక్టోబర్ 24 (మన వార్త):** పేకాట జూదం ఆడుతున్న స్థావరం పై దాడి చేసి 11 మంది జూదారుల పై కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం హద్నూరు సబ్ ఇన్స్పెక్టర్ దోమ సుజిత్ పత్రికా ప్రకటనలో తెలిపారు. న్యాల్కల్ మండలం రాజోలు గ్రామం లోని జర్నప్ప వ్యవసాయ క్షేత్రం చెరుకు తోటలో జూదం ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న 11 మంది జూదరులను అదుపులోకి తీసుకుని, పేకాట స్థావరంలో ఉన్న పెద్ద మొత్తం (1,80,000) ఒక లక్ష ఎనబై వేల నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ సత్యనారాయణ...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి )**చిన్న శంకరం పేట మండలం సూరారం, చందంపేట, బాగిరతిపల్లి, గ్రామాలలో చందంపేట సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సొసైటీ చైర్మన్ చింతల సత్యనారాయణ ప్రారంభించారు, ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని విక్రయించుకోవాలని, ఏ గ్రేడ్ రకానికి 2389, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు క్వింటాలుకు చెల్లించడం జరుగుతుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని వ్యక్రయించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చే సమయంలో రైతులు వ్యవసాయ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతా పుస్తక%శీ% సంబంధించిన జిరాక్స్ పత్రాలను అందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చింతల సత్యనారాయణ తో పాటు నరసింహారెడ్డి, వెంకటేశం, బిక్షపతి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, ముత్యాలు, సిబ్బంది కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి చక్కని స్పందన...

**నిజాంపేట అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిది)**నిజాంపేట మండల కేంద్రంలో 3 వ రోజు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం కొనసాగుతుంది. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీ లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని గ్రామాల ప్రజల సద్వినియం చేసుకోవాలన్నారు. డాక్టర్ మోహన్ నాయక్ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పూరి గుడిసెలలో నివసించే వారికి తాత్పత్రిలను అందిస్తూ మానవ దృక్పథాని చాటుతున్న ఆయనకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజా మహేందర్,నసీరుద్దీన్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, వై వెంకటేశం, కొమ్మట సుధాకర్, సూరా రాములు, రాజు నాయక్, ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్, జాల శ్రీకాంత్, కొమ్మాట నాగరాజు, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 98 శాతం పంటల నమోదు పూర్తి...

**-జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్...**

**రామాయంపేట అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** జిల్లాలో పంటల నమోదు కార్యక్రమం 98 శాతం పూర్తయిందని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో పంటల నమోదు కార్యక్రమం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి, మొక్కజొన్న, ప్రత్తి, మినుము, పెసర మరియు కూరగాయ పంటలు కలిపి మొత్తం లి3,46,510 ఎకరాల్లో సాగు చేయబడ్డాయని వివరించారు.పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు డిజిటల్ క్రాప్ మరియు సాధారణ పంటల నమోదు విధానాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు.పంటల నమోదు ఆధారంగా రైతులకు పంటల కొనుగోలు, కనీస మద్దతు ధర అందజేత, అలాగే వచ్చే సీజన్‌లో ఎరువులు, విత్తనాల ప్రణాళిక రూపొందించడంలో ఈ సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.అనంతరం కోనాపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే రైతులు ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందగలరని సూచించారు. నాణ్యమైన వడ్లను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రాజనారాయణ, నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్, సీఈవో మల్లారెడ్డి, పాల్గొన్నారు.



## ఐజెయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంతం ప్రశాంత్ కు ఘన సన్మానం



**పెబ్బేరు.అక్టోబర్24 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేర్ మండల తోగుటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంతం ప్రశాంత్ కు శాలువా పూలమాల తో ఘన సత్కారం చేశారు. ప్రశాంత్ మాట్లాడుతూ తొగుట వీర క్షత్రియులు అన్ని రంగాలలో ఎదగాలని అలాగే రాజకీయంగా, విద్యాపరంగా, అన్ని స్థాయిలలో ఎదగాలని తోగుటవీర క్షత్రియ సంఘానికి గుర్తింపు వచ్చేలా అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు పురు రమణ, పెనుగొండ శ్రీనివాసులు,పురు శ్రీనివాసులు,సితార వెంకటేశ్వర్లు,బాలరాజు,పవన్,రంగం నరసింహ,రాజు,పెద్ది రమేష్, వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బలపల రమేష్, పూజారి గోపి,తదితరులు పాల్గొన్నారు

## కార్తీక మాసం లో శివయ్య సన్నిధిలో భిక్షస్వీకరించడం మా పూర్వజన్మ సుకృతం...

**-ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి...**

**చేవెళ్ల: అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి)**మన గురుస్వామి మహాపాదయాత్ర 8వ రోజు కర్నూలు జిల్లా బొమ్మిరెడ్డి పల్లె గ్రామం శ్రీశ్రీ బీమా లింగేశ్వర స్వామి వారి ఆలయంలో మన గురుస్వామి మహాపాదయాత్ర బృందం మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. శుక్రవారం రోజున భిక్ష కార్యక్రమాన్ని మన గురుస్వామి మహా పాదయాత్ర మొదటి సంవత్సరం పాల్గొన్న సభ్యుడు పలుగుట్ట గ్రామానికి చెందిన నరసింహారెడ్డి గురు స్వామి వారి ధర్మపత్ని శోభా వారి కుమారులు కోడలు అమరేందర్ రెడ్డి ధర్మపత్ని



ప్రణతి, చిరంజీవి అంకిత్ రెడ్డి, రామ్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బిక్షా కార్యక్రమంలో పాల్గొనడానికి పలుగుట్ట గ్రామం నుండి వచ్చిన పి కృష్ణారెడ్డి, జి వెంకటరెడ్డి, కందవాడ గ్రామంలో నుండి మన గురుస్వామి పాదయాత్ర బృందం నీ కలవడానికి వచ్చిన ఎస్ మనోహర్ రెడ్డి, కావలి నరసింహులు కుటుంబ సభ్యులు బిక్ష కార్యక్రమంలో స్వాముల సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మన గురుస్వామి మహా పాదయాత్ర మొదటి సంవత్సరం పాదయాత్రగా ముందుకు వెళ్లడానికి తన అనుభవాన్ని అందించిన నర్సింహారెడ్డి స్వామి ఈరోజు స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం స్వాముల సేవలో పాల్గొనడానికి రావడం ఎంతో ఆనందదాయకమని మరి ఈ భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నర్సింహారెడ్డి స్వామి కుటుంబ సభ్యులందరి పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మన గురు స్వామి మహాపాదయాత్ర బృందం తరపున శ్రీ శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు గురుస్వామి తెలియజేశారు. అదేవిధంగా మన గురు స్వామి మహా పాదయాత్రగా వస్తున్న గురుస్వామి ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి ని కలవడానికి కందవాడ గ్రామం నుండి వచ్చిన ఎం భుజంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ బాల్ రెడ్డి, ఎం చందు, ప్రకాష్ రెడ్డి వీరందరి కుటుంబాల పైన శ్రీ శ్రీ భీమ లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు శ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహా పాదయాత్రగా వస్తున్న మాకు ప్రతినిత్యం ఎంతోమంది స్వాములు వచ్చి స్వాముల సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న మీ అందరికీ కూడా మహా పాదయాత్ర బృందం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎనికేపల్లి ముత్యంరెడ్డి గురుస్వామి, వేమారెడ్డి గురుస్వామి, నస్కల్ గోపాల్ రెడ్డి గురు స్వామి, యాదయ్య గురు స్వామి, మనసాన్పల్లి సిద్దు గురు స్వామి, హైతబాద్ మల్లేష్ గురు స్వామి, శంకర్ పల్లి రఘురాం రెడ్డి గురుస్వామి, శ్రీరామ్ నగర్ రఘురాంరెడ్డి గురు స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి గురుస్వామి, పొట్టి నాగులపల్లి విఠల్ గురు స్వామి, మా సోనిగూడెం లక్ష్మణ్ రెడ్డి గురుస్వామి, కందవాడ రామ్ రెడ్డి స్వామి, శ్రీ శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త లక్ష్మారెడ్డి స్వామి దంపతులు స్వాముల సేవలో పాల్గొని ప్రతి సంవత్సరం స్వాములకు సౌకర్యాలు కల్పిస్తున్న లక్ష్మారెడ్డి స్వామి దంపతుల పైన శ్రీ భీమలింగేశ్వర స్వామి శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని పాదయాత్ర బృందం తరపున శ్రీ పరమేశ్వరుని శ్రీ అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు గురుస్వామి తెలియజేశారు.

## పోలిస్ అమరుల త్యాగాలు మరువలేనివి మెట్‌పల్లి డీఎస్పీ రాములు

**కోరుట్ల, అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి) :** పోలీస్ అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని మెట్‌పల్లి డీఎస్పీ రాములు అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ రాములు ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యమని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కాపాడే సేవ చేయగలమని సూచించారు. రక్తదానం చేసిన పోలీస్ సిబ్బంది, స్థానిక యువత, వ్యాపారవేత్తలకు పండ్లు అందజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శాంతి, భద్రతల పరిరక్షణకై ప్రాణాలు త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించవచ్చని యువతను పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికీ అందజేశారు. కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్ఐలు చిరంజీవి, శ్రీధర్ రెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## అనారోగ్యంతో మరణించిన గుగులోత్ హున్ని మరియు నల్లెల్ల లక్ష్మీభాయి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్



**వెంకటాపూర్ రామప్ప అక్టోబర్24 మన వార్త ప్రతినిధి** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు.అబ్బాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లెల్ల ఆనందం తల్లి నల్లెల్ల లక్ష్మీభాయి పరమపదించగ, అలాగే వెంకటాపూర్ మండల లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన తిరుపతి లాడ్జి యజమాని గుగులోత్ తిరుపతి తల్లి గుగులోత్ హున్ని మరణించగా వారి పార్థివ దేహాలకు ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే మరణించిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, సహకార సంఘ మాజీ అధ్యక్షులు ఎరబాటి పాపారావు, లక్ష్మీదేవి పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి మాజీ సర్పంచ్ కైరు మొగిలి, గ్రామ అధ్యక్షులు గుండా బిక్షపతి, అడుప తిరుపతి, నల్లెల్ల శంకరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# మడూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీఈవో కృష్ణ...



**చిన్న శంకరం పేట అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం మదూరు సొసైటీ పరిధిలోని మదూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సిఈఓ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు క్వింటాల్కు బోనస్ గా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఏ గ్రేడ్ రకానికి 23 89 బి గ్రేడ్ రకానికి 23 69 క్వింటాల్కు చెల్లించడం జరుగుతుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని తెలిపారు, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చే సమయంలో రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ లతోపాటు వ్యవసాయ అధికారుల ద్వారా ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ కృష్ణ, తోపాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన వాణి నికేతన్ విద్యార్థులు...



**-డ్రగ్స్‌పై అవగాహనతో ముందంజలో విద్యార్థులు...**

**-అభినందించిన ఎస్సై సిరిసిల్ల అశోక్...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం రోజున విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వాణి నికేతన్ హైస్కూల్ విద్యార్థులను శుక్రవారం స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ అభినందించారు.డ్రగ్స్ నియంత్రణలో పోలీసుల పాత్ర..మరియు విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండటం..అనే అంశాలపై నిర్వహించిన పోటీలలో వాణి నికేతన్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థినులు బత్తిని సహస్ర,సావనపల్లి ప్రహల్యలు ప్రతిభ చూపారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ,విద్యార్థులు డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తీగల రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు అభినందించారు.

## గంజాయి వ్యాపారం పాల్పడిన ఇద్దరికి ఏడేళ్ల జైలు శిక్ష

**కోరుట్ల, అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పెంపకం, సరఫరా మరియు విక్రయం కేసులో ఇద్దరు నిందితులకు సెషన్స్ కోర్టు శిక్ష విధించింది. 2021లో నమోదైన కేసులో గిడ్డె వినోద్ (25, ఇబ్రహింపట్నం మండలం) మరియు జాధవ్ రంజిత్ (25, సిర్పెల్లి గ్రామం, సారంగాపూర్ మండలం, నిర్మల్ జిల్లా)లను 7 సంవత్సరాల జైలు శిక్షతోపాటు చెరో రూ.20 వేల జరిమానా విధించింది. గతంలో 2021 అక్టోబర్ 25న ఉదయం ఇబ్రహింపట్నం ఎస్ఐ ఎం. రాజప్రమీలా వర్షకొండ గ్రామ శివారులో గంజాయి వ్యాపారం జరుగుతోందన్న సమాచారం అందింది. వెంటనే ఆమె అప్పటి తహసీల్దార్ కి సమాచారం ఇచ్చి సంఘటన స్థలం చేరుకున్నారు. అక్కడ అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని, తహసీల్దార్ సమక్షంలో వారి వద్ద నుండి 2200 గ్రాముల గంజాయి, రూ.5000 నగదు మరియు స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు అక్రమ గంజాయి వ్యాపారంలో ఉ ంటున్నట్లు తేలింది. ప్రధాన నిందితుడు గిడ్డె వినోద్ తరచుగా జాధవ్ రంజిత్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, ఇబ్రహింపట్నం, మెట్ పల్లి పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు నిర్ధారించబడింది. అతనిపై ఇప్పటికే మూడు గంజాయి కేసులు నమోదై ఉన్నాయన్నారు అధికారులు. మరోవైపు జాధవ్ రంజిత్ తన వ్యవసాయ భూమిలో గంజాయి పెంచి విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదించేవాడని పేర్కొన్నారు. సేకరించిన ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ ఇద్దరు నిందితులను దోషులుగా తేల్చి శిక్షను విధించారు. పోలీసులు హెచ్చరిస్తూ "గంజాయి పండించడం, అమ్మకం, సరఫరా చేయడం చట్టవిరుద్ధం. ఇటువంటి అక్రమాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండి సమాజ రక్షణలో భాగస్వాములవ్వాలి" అని తెలిపారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా మెట్‌పల్లి నుండి అరుణాచల గిరిప్రదక్షిణ ప్రత్యేక బస్సు

**కోరుట్ల, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు శుభవార్త. మెట్‌పల్లి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరుణాచలానికి గిరిప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటుచేశారు. ఈ బస్సు నవంబర్ 3న సోమవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెట్‌పల్లి బస్ స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ ఆలయాల దర్శనాలు జరిగి, నవంబర్ 4న రాత్రికి భక్తులు అరుణాచలానికి చేరుకుంటారు. నవంబర్ 5న బుధవారం కార్తీక పౌర్ణమి రోజు అరుణాచల గిరిప్రదక్షిణ అనంతరం సాయంత్రం 4.00 గంటలకు తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. తిరుగు మార్గంలో మహానంది, జోగులాంబ ఆలయాల దర్శనాలు కల్పించబడ్డాయి. నవంబర్ 6న గురువారం రాత్రికి బస్సు తిరిగి మెట్‌పల్లికి చేరుకుంటుంది.ఈ యాత్రకు పెద్దలకు రూ.5,000/- పిల్లలకు రూ.3,760/-గా చార్జీలు నిర్ణయించారు. ఆన్‌లైన్ బుకింగ్ కోసం www.tgsrtcbus.in వెబ్‌సైట్‌లో Service No: 75559 ద్వారా టికెట్లు రిజర్వు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం భక్తులు 9959225927, 9948941541 నంబర్లలో సంప్రదించవచ్చు. డిపో మేనేజర్, మెట్‌పల్లి డిపో

## పాఠశాల,అంగన్వాడీ ప్రాంగణంలో పచ్చదనం..



**-ఏక్ పేడ్ మాకే నామ్'కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సిడిపిఓ ఉమారాణి...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ సెంటర్‌ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సిడిపిఓ) శ్రీమతి ఉమారాణి సందర్శించారు.ఈ సందర్భంగా సిపిడిఓ 'ఏక్ పేడ్ మాకే నామ్..తెలంగాణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు.అనంతరం సిపిడిఓ శ్రీమతి ఉమారాణి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో,పాఠశాలల్లో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల చేత మొక్కలు నాటించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనుమోజు రాజు,ఐసీడీఎస్ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్ లక్ష్మీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్జిపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ...



**ఇల్లంతకుంట,అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తంగేడ అన్నపూర్ణ,పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఎంఇఓ చెప్యాల శ్రీనివాస్ చేతుల మీదుగా దుస్తులు విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ,విద్యార్థులు క్రమశిక్షణతో,ఆసక్తితో చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రవర్తించాలి..అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాట్నపెల్లి స్వామిరెడ్డి,ఉపాధ్యాయులు అయ్యన్న,గారి హరి కృష్ణరెడ్డి,కుమారస్వామి,శ్రీనివాస్,రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు...



**దేవరకద్ర,అక్టోబర్24(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామ మాజీ సర్పంచ్ కరగడ్ల బుచ్చన్న మనుమరాలు రిషిత వివాహ వేడుకకు ఆయా పార్టీల నాయకులు,యూత్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐక్య వేదిక నాయకులు పల్లెపాగ విజయ్ కుమార్,సిపిఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు,పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు వెంకటేష్,బీసీ సంఘం జిల్లా నాయకులు కావలి అశోక్ కుమార్,మొగిలి,విష్ణు,ఆయా గ్రామాల నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గుండంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**కోరుట్ల, అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి):** ఇటీవల మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వేణు వల్ల మామ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు డాక్టర్ రఘు శుక్రవారం పరామర్శించారు. మృతుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు గుయ్య శ్రీశైలం మల్లేష్, ఆర్.ఎమ్.పి రాంబాబు, ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, తెలియజేయాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అన్నదానం



**మధిర,అక్టోబర్ 24( మన వార్త):** మధిర శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవాలయంలో దాతల సహకారంతో అన్నదాన నిర్వహించారు.అన్నదానానికి పులఖండం చంద్రశేఖర్,దేవిశెట్టి శ్రీనివాసరావు,వేములపల్లి మల్లికార్జున్ రావు దాతలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రంధి ప్రవీణ్, బండారు కృష్ణారావు, తాడికొండ రాము,పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు,చారుగుండ్ల నరసింహమూర్తి,కాజా చక్రధర్ రావు,చెడే రామకోటేశ్వరరావు, కొప్పురావూరి రామ యోగేశ్వరరావు,కొల్లా శ్రీనివాసరావు,బవిరిశెట్టి సాంబశివరావు,ఆత్మకూరి మల్లికార్జున రావు, పల్లపోతు గోపాల కృష్ణమూర్తి,లీలావతి, సముద్రాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోళ్లు ప్రారంభం...



**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ లో శుక్రవారం నుండి సిసిఐ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కాటన్ కార్పొరేషన్ జిల్లా అధికారి టీఎస్ ఆగ్రో ఎండి రాములు, వరంగల్ ఆర్ డి డి ఎం పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లు సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన పత్తిని తేమ లేకుండా అరబెట్టుకొని నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి,ఎంపీడీఓ పద్మావతి, సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, కాటన్ మిల్లుల అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, అర్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది, రైతులు,గుమస్తాలు, తదితరులు పాల్గొన్నారు.

## కెఎం గ్రాండ్ హొటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**-హాజరైన యాదగిరిగుట్ట ఎసిపి శ్రీనివాస్ నాయుడు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట



మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కె ఎం గ్రాండ్ హొటల్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి హొటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ యజమాన్యం ఆరె వెంకటేష్ , జర్నలిస్టు రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ , వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , పిఎన్ కృష్ణ గౌడ్ లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హొటల్లోని మినీ ఫంక్షన్ హాల్ కు గుమ్మడి కాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి అతిధికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుచి రుచికరమైన టిఫిన్ భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , రాజ్ గోపాల పేట మాజీ సర్పంచ్ ఎల్ల రాజేంద్ర , మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ , వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ (డుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , సీఈఓ నోముల నరసింహ యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు కోల సందీప్ , గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ 18వ వార్డులో ప్రమాదకరంగా కల్వర్టు...



**-కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు...**

**కోదాడ అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి)** కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు 18 వ వార్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క వీధి మొదట్లో డ్రైనేజీపై నిర్మించిన కల్వర్టు సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చూవ్వలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందారని ఎటువంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.

## జమ్మికుంట లో గోశాల ఏర్పాటు చేయండి...



**-జమ్మికుంట గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్...**

**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంటలో గోశాల ఏర్పాటు చేయాలని జమ్మికుంట గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం జమ్మికుంట గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో గోవును పవిత్రమైన జంతువుగా భావించి, "గోమాత"గా పూజిస్తారు.అయితే ఇటీవలి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా గోహత్యలు పెరుగుతున్నాయని అనారు. ఇది మానవతా విలువలకు,సాంప్రదాయాలకు, మరియు జంతు సంరక్షణ చట్టాలకు విరుద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకొని, ఇలా గో హత్యలు చేసే వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని గోమాంస రవాణా, విక్రయం మరియు హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు నియమించవలసిందిగా మనవి. అలాగే గోశాలలు ఏర్పాటుచేసి గోశాలలకు తగిన ఆహారం, నీటి సదుపాయం కల్పించి, అవి సక్రమంగా నడిచేలా పర్యవేక్షణ చేయాలని కోరారు. గోహంతకులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు,శ్రీనివాస్, అరవింద్, హరీష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బని వెంకట్ పై కావాలని కుట్రలు పన్నితే సహించేది లేదు...

**-సబ్బని వెంకట్ యువసేన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్. రాజు పిట్టల...**



**జమ్మికుంట/హుజురాబాద్,అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):**ప్రముఖ జెన్ పాక్ట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ పై కావాలని కొంతమంది కుట్రలు చేస్తున్నారని, ప్రజల అవసరాల కోసం ప్రశ్నిస్తే అక్రమాలకు పాల్పడతారా? అని సబ్బని వెంకట్ యువసేన నియోజక వర్గ, హుజురాబాద్ టౌన్ ఇంచార్జ్ రాజు పిట్టల అన్నారు. మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకట్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉన్నతమైన స్థాయిలో ఉండి తన పుట్టిన ప్రాంతానికి తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా కానీ నేనున్నానంటూ రాత్రి అనకా పగలు అనక ఎవరు ఫోన్ చేసినా వెంటనే స్పందించి వారికి ఏ అవసరం ఉన్నా కూడా వెంటనే స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కొంతమంది వ్యక్తిగతంగా టార్గెట్ చేసి సోషల్ మీడియాలో ఎక్కువ ఫాలోవర్స్ ఉన్న గ్రూప్స్ ఏవైతే ఉంటాయో వాటిని రిపోర్ట్ కొట్టిస్తూ డిలీట్ అయ్యే విధంగా గ్రూపులను డిలీట్ చేస్తున్నట్లు రాజు పిట్టల తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామం నుండి యువత మాకు ఎలాంటి ఉపాధి లేదు అని వచ్చిన నిరుద్యోగులకు తనకు ఉన్న పరిచయాలతో వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ నియోజకవర్గంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే స్థానికంగా నూతన ఫ్యాక్టరీలను తీసుకురావాలని అధికార పార్టీలను నిలదీస్తున్నందుకా సబ్బనిపై కుట్రలు అని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం ఉంటే పట్టణ ప్రాంతాలకు ప్రజలు ఎవరు వెళ్లరనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని అన్ని ఆసుపత్రుల్లో గుండె వైద్య నిపుణులు ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలసి వినతి పత్రం ఇచ్చిన సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. సబ్బని వెంకట్ పై కుట్రలు కుతంత్రాలు చేసి ఏమి చేయలేరని ఏమైనా ఉంటే సబ్బని వెంకట్ ప్రజల కోసం ఏవైతే కావాలని ప్రభుత్వాలను కోరుతున్నారో చేసి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలి కానీ ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడితే సబ్బని వెంకట్ యువసైన్యం చూస్తూ ఊరుకోదని తగిన విధంగా ప్రతి చర్యకు దిగుతామని హెచ్చరించారు.

## నందనం ఐ కె పి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**-రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి...**
**-ఆదేశాలు జారీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** రైతుల పండించిన ధాన్యాన్ని ఏ



యొక్క గింజ కూడా వదలకుండా దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐ కె పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఇప్పటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్ర లోని రైతులతో కలెక్టర్ మాట్లడుతూ ధాన్యం ఏమైనా తడిసినవా అని అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం తరఫు నుండి టార్పలిన్ ఇవ్వడం జరిగింది కదా , ధాన్యం టార్పాలిన్ పై పోసి ఆర బెట్టాలన్నారు. అప్పుడు ఎంత వర్షం వచ్చినా ధాన్యం తడవదు అన్నారు. ఇంకో రెండు , మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికపుడు తూకం వేసి లారీలో లోడ్ చేసి సంబంధిత మిల్లులకు పంపించాలి అన్నారు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు. ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పలి న్ కవర్లను అందుబాటులో ఉ ంచు కోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఇప్పుడే పంట కోతలు చేపట్ట వద్దన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి108 అంబులెన్స్ లో ప్రసవం తల్లి బిడ్డక్షేమం....



**కల్వకుర్తి.అక్టోబర్ 24 మనవార్త ప్రతినిధి.** కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన మహేశ్వరి భర్త మల్లేష్ 25 సం: పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా కల్వకుర్తి అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని కల్వకుర్తి హాస్పిటల్ కు వెళుతుండగా మార్గమధ్యంలో గర్భిణీకి నొప్పులు ఎక్కువ కావడంతో కురుమిద్ద శివారులో అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్ పైలట్ అశోక్ అంబులెన్స్ లో డెలివరీ చేయడం జరిగింది.ఆమెకు నాలుగవ సంతానం పాప జన్మించడం జరిగింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు 108 అంబులెన్స్ లో తరలించడం జరిగింది.

## అనుమతి ఒకవైపు మరొకవైపు ఇసుక తరలింపు...






**-రెండు ట్రాక్టర్ల సీజ్,డ్రైవరు యజమానులపై కేసు నమోదు...**
**-ఎస్సై సిరిసిల్ల అశోక్...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలో తాసిల్దార్ తో ఇసుక అనుమతి తీసుకొని మరోవైపు తరలిస్తున్నారని తెలుసుకొని ఇల్లంతకుంట పోలీసులు,టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్త దాడిలో గురువారం కాపు కాసి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలియజేశారు.వివరాల్లోకి వెళితే గురువారం రోజున సాయంత్రం 4 గంటల సమయంలో దాచారం గ్రామంలో ఇల్లంతకుంట పోలీస్,టాస్క్ ఫోర్స్ సంయుక్త దాడిలో రెండు ట్రాక్టర్లు ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి గ్రామమునకు తాసిల్దార్ వారి ద్వారా అనుమతి పొంది ఆ ట్రాక్టర్లు అనుమతి పొందిన గ్రామానికి కాకుండా దాచారం గ్రామమునకు ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకోవడం జరిగింది.విచారణలో అనుమతి కూపన్లు పరిశీలించి ఒకవైపు పర్మిషన్ తీసుకొని మరోవైపు ఇసుకను తరలించిన రెండు ట్రాక్టర్ల ను సీజ్ చేసి రెండు ట్రాక్టర్ల డ్రైవరు లు,యజమాని లు అయిన రహీంఖాన్ పేట కు చెందిన బిల్లవేణి శేఖర్,రుద్ర రాజశేఖర్ మరియు తిప్పాపూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శ్రీహరి ల పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా 77 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**-లబ్ధిదారులకు 77 లక్షలకు పైగా ఆర్థిక సాయం...**

**కోరుట్ల, అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రతిష్టాత్మక పథకాలైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల శాసన సభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాలకు చెందిన మొత్తం 77 మంది లబ్ధిదారులకు ? 77,08,932 (సుమారు 77 లక్షల తొమ్మిది వేల) రూపాయల విలువైన ఆర్థిక సాయాన్ని ఆయన అందించారు. ముందుగా, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు మొత్తం ? 45,05,220/- (నలభై ఐదు లక్షల ఐదు వేల రెండు వందల ఇరవై రూపాయలు) విలువగల చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. అందజేత అనంతరం, మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణంతో పాటు మండల పరిధిలోని లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ పాల్గొన్నారు. ఇక్కడ 32 మంది లబ్ధిదారులకు మొత్తం ? 32,03,712/- (ముప్పై రెండు లక్షల మూడు వేల ఏడు వందల పన్నెండు రూపాయలు) విలువైన 32 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, పేదింటి ఆడపిల్లల వివాహ భారాన్ని తగ్గించేందుకే మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఈ పథకాలను గొప్ప మనసుతో ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు గొప్ప అండగా నిలుస్తున్నాయని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గుంతల మయమైన ఇంద్రానగర్ కాలనీ కొంచెం పట్టించుకోండి అంటున్న మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్



**కల్వకుర్తి. అక్టోబర్ 24 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ మూడు లో రోడ్డు గుంతల మాయంలా తయారయింది. ప్రభుత్వ పెట్రోల్ పంపు ఉ ండడంవల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెట్రోల్ పోసుకోవడానికి ఇంద్రానగర్ కాలనీ వస్తుంటారు.వర్షం పడిందంటే చాలు ఈ రోడ్డు చిత్తడి చిత్తడిగా ఉంటుంది. ఐదు.ఆరు. ప్రమాదాలు కూడా జరిగాయి. స్వల్ప గాయాలతో కాలనీవాసులు బయటపడ్డారు. జరగరాని ప్రమాదం జరగకముందే ఈ విషయాన్ని 21వ వార్డ్ మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా 21 వ వార్డు మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్ మాట్లాడుతూ ప్రధానంగా మారిన ఇంద్రానగర్ కాలనీ రోడ్డు మరమతు విషయాన్ని మున్సిపల్ అధికారులైన కమిషనర్.ఏఈ సార్ పట్టించుకుని తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయించాలని ఇంద్రానగర్ కాలనీవాసులు తరఫున 21వ మాజీ కౌన్సిలర్ కోరడం జరిగింది.

## ఈనెల 25 26 తేదీలలో మెగా జాబ్ మేళా...



**-నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...**
**-నేడొక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** అక్టోబర్ నెల 25 , 26 రెండు రోజులపాటు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది.హుజూర్ నగర్ లో ఈ నెల 25న సింగరేణి క్యాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు ఒక్కరోజు నిర్వహించే. “ మేఘా జాబ్ మేళా” ను రెండు రోజులకు పొడగించడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో 150 ప్రైవేట్ సంస్థలు దాదాపు 2000 నుండి 5000 వరకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు అంచనాకు మించి ఎక్కువ సంఖ్యలో మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులకు ఎటు వంటి ఇబ్బంది , అసౌకర్యం కలగకుండా ఉండడం కోసం రెండు రోజులపాటు మేఘా జాబ్ మేళా అనగా తేది 25.10.2025 (శనివారం) , 26.10.2025. (ఆదివారం ) రెండు రోజులు నిర్వహించబడుతుందని ఈ సదావకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు.

## అనవసరంగా 100 కు కాల్ చేసినందుకు తహసీల్దార్ ముందు హాజరు




**జహీరాబాద్, అక్టోబర్ 24 (మన వార్త):** అనవసరంగా 100 కు కాల్ చేసి పోలీసులను ఇబ్బంది పెట్టినందుకు జహీరాబాద్ రూరల్ పోలీసులు మోహన్ సింగ్ అనే వ్యక్తిని తహసీల్దారు ముందు హాజరు పరిచారు. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి లచ్చ నాయక్ తాండా కు చెందిన మోహన్ సింగ్ (38) తండ్రి నారాయణ, అనే వ్యక్తి తాగిన మత్తులో చాలా సార్లు డైల్ 100 కు కాల్ చేసి న్యూసెన్స్ చేయడంతో ఆతనిని పోలీస్ స్టేషన్కు తీసుకు వచ్చి జహీరాబాద్ తహసిల్దార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి దశరథ్ ముందు హాజరు (బైండోవర్) పరిచారు. మరల ఈ విదంగా చేసినచో 6 నెలల జైలు లేదా 5 లక్షల రూపాయలు జరిమానా విడించడం జరుగుతుందని హెచ్చరించి, 6 నెలల కాలానికి సత్ప్రవర్తన కొరకు బాండ్ తీసుకొవడం జరిగింది. ఈ విధంగా అనవసరంగా డైల్100 నెంబర్ కు కాల్ చేసినచో చట్ట రీత్యా తగు చర్య తీసుకోబడునని తెలిపారు.

## బిజిగిరి షరీఫ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ నాయకులు, రైతులు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మండల అధ్యక్షులు



రాచపల్లి రాజకుమార్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ తెలిపారు.అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని తెలిపారు. రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదని,మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే అని చెప్పారు.రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని రాజ్ కుమార్ స్పష్టం చేశారు.వడ్ల కొనుగోల్లలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ నాయకుడిగా నాదే బాధ్యత అని జమ్మికుంట మండల్ సేవాదళ్ అధ్యక్షుడు రాచపల్లి రాజకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచపల్లి సదయ్య, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సమీర్, మాజీ ఉప సర్పంచ్ సాంబయ్య,సదానంద చారి, ఏపిఎం కొమురయ్య, సిఏ సమ్మయ్య, హమాలి అధ్యక్షులు రాచపల్లి సమ్మయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు మెగా జాబ్ మేళా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి)**హుజూర్ నగర్ లో నేడు 25న నిర్వహించే మెగా జాబ్ మేళా మరుసటి రోజు 26తేదీ కూడా కొనసాగించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగుల నమోదు 30 వేల వరకు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయం గమనించాలని మంత్రి సూచించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది,అసౌకర్యం కలవకుండా ఉండడం కోసం రెండవ రోజు కూడా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు.

## సాయంత్రం వేళలో కూడా బస్సు సౌకర్యం కల్పించాలని చేవెళ్ల వైస్ ఎంపీపీ విజ్ఞప్తి



**చేవెళ్ల: అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి)** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరేళ్ల వార్డుకు సాయంత్రం వేళల్లో బస్సు లేకపోవడంతో ఇంటికి వచ్చేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సాయంత్రం 4:30 నుంచి 5 గంటల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ శుక్రవారం వికారాబాద్ డిపో మేనేజర్ కు విద్యార్థుల ఇబ్బందులను వివరించారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఊరేళ్లలో ఎంత మంది విద్యార్థులు కళాశాల, పాఠశాలకు వెళ్తున్నారో సంతకాలు సేకరించి ఇస్తే పరిశీలించి బస్సు సౌకర్యం కల్పిస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చారని మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్ తెలిపారు.

## కుంభాకర్ణుడు లెక్క ఉంది కేసీఆర్ రాజకీయ తీరు...



**-ఆరు నెలల తిండి ఆరు నెలల నిద్ర...**
**-ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు...**
**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి అక్టోబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని ఆరునెలలు నిద్రపోయినట్లుగా కేసీఆర్ రాజకీయం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు యాదగిరిగుట్ట తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కాలు బయట పెట్టకుండా , చెట్టుకు హాయిగా కుర్చీ వేసుకొని , నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి పైన పడి ఏడుస్తున్న దన్నారు. కనీసం పార్టీ ఆఫీసుకు కూడా రాకుండా నాయకులనే ఫామ్ హౌస్ కు పిలిపించు కుంటున్నడంటేనే ఆయనకు పార్టీ మీద ఉన్న గౌరవం ఏమిటో తెలిసిపోతుందన్నారు. అధికారం ఉన్నప్పుడు ఫామ్ హౌస్ , పోయాక కూడా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారన్నారు. రోజుకు 18 గంటలు పనిచేసే మా ముఖ్య మంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు..జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయమని కేసీఆర్ అంటున్నాడు.. ఎందుకు గెలిపిస్తారు..? ముందు అసలు మీకు డిపాజిట్ వస్తుందో రాదో చూసుకోఅన్నారు...బీఆర్ఎస్ ను గెలిపించడానికి కేసీఆర్ ఒక్క కారణం చెప్పాలన్నారు. తెలంగాణను నాశనం చేశావనే ఓడించి నిన్ను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారన్నారు..ఇంకా ఏ మోహం పెట్టుకుని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతావని ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య ప్రశ్నించారు.

## మునగాల మండల వ్యాప్తంగా కురిసిన వర్షం



**మునగాల అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి)** మునగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శుక్రవారం వర్షం కురిసింది. మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచి చిరుజల్లులతో వర్షం పడుతుండడంతో వాహనదారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోపక్క రైతులు వరి కోసే సమయంలో వర్షం పడటంతో ఆరుకాలం కష్టించి పండించిన పంట నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు మండల ప్రజలకు సూచించారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత:కల్వకుర్తి ఎస్.ఐ. మాధవరెడ్డి



**కల్వకుర్తి.అక్టోబర్ 24 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని తిమ్మరాశి పల్లి గ్రామం జంగయ్య అనే వ్యక్తి ఉదయం దుందుభివాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను కల్వకుర్తి ఎస్.ఐ. మాధవరెడ్డి పట్టుకోవడం జరిగింది అట్టి అక్రమ ఇసుక టాక్టర్ ను కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు ఉదయం దుందుభి వాగు నుండి తిమ్మరాశి పల్లి గ్రామానికి చెందిన జంగయ్య ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు పక్క సమాచారంతో మార్గమధ్యలో ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగింది ఇసుక రవాణా చేయాలంటే ముందుగా తహసిల్దార్. లేదా మైనింగ్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుం చెల్లించి కూపన్ ద్వారా ఇసుక ట్రాక్టర్ లకు పర్మిషన్ తీసుకొని నడపాలని అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని ఆయన తెలిపారు.

## చిట్టాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన బ్రదర్స్ యూత్



**కోరుట్ల, అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి) :** మెట్ పల్లి పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో మెట్ పల్లి (కాల్వగడ్డ) హాస్పిటల్ వైద్యులు డా. రామచందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ శిబిరం గ్రామస్థుల ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా బ్రదర్స్ యూత్ సభ్యులు శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన కొత్తపల్లి రంజిత్ మరియు డా. రామచందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామ యువతలో సేవా మనోభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## చాతకొండ అంగన్‌వాడీ కేంద్రం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాది కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 24( మనవార్త ప్రతినిధి) జిల్లా** లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాల అమలు విధానాలను సమీక్షించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న రికార్డులను జాగ్రత్తగా పరిశీలించి, పిల్లలకు సమయానికి ఆహారం, పాలు, గుడ్లు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించారు. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహార పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ భవనం పరిశుభ్రత, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, నేర్చుకునే సామగ్రి వాడకం వంటి అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు పనితీరు ఆదర్శవంతగా ఉన్నాయి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది కేంద్రానికి ప్రహరి గోడ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్‌ను కోరగా, ఆయన వెంటనే హామీ ఇచ్చి త్వరలోనే గోడ నిర్మాణం చెప్పడతాము తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అంగన్వాడి సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎస్సీ కాలనీ చెందిన యువతి మనస్థాపనతో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నం



**మధిర, అక్టోబర్ 24( మన వార్త )** మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన యువతి కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేసింది. కోట అర్చన అనే యువతి ఆర్థిక సమస్యల కారణంగా తలెత్తిన వివాదం తో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు గమనించి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

## ఉద్యోగాలు, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి



**-ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి...**
**-మెనూ ప్రకారం భోజనం పెట్టాలి...**
**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**

**తంగళ్లపల్లి, అక్టోబర్ - 24 (మన వార్త ప్రతినిధి)** విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల భోధన ఎలా ఉంది? పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు? ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తనిఖీలో తహశీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాలి



**-వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి...**
**-రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి...**
**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**
**-మల్లాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ...**

**తంగళ్లపల్లి, అక్టోబర్ - 24 ( మన వార్త ప్రతినిధి)** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

## కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, నీరు, టెంట్ వసతి కల్పించాలి...**
**-గన్ని సంచులు, టార్పాలిన్ సమస్యలు రాకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలి...**
**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**
**-వివిధ శాఖల అధికారులతో సమీక్ష...**



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 24 ( మన వార్త ప్రతినిధి)** ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఎసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా
## పోలీసులకు వ్యాసరచన పోటీలు:అదనపు ఎస్పీ చంద్రయ్య



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి పనిప్రదేశంలో లింగ వివక్ష అనే అంశంపై, ఎస్సై మరియు ఆపై స్థాయి అధికారులకు నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాకు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు,వింగ్స్, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ లు రమేష్, మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు....



**వేములవాడ అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో ఓపెన్ స్లాబ్లో హుండీ లెక్కింపు కొనసాగించారు .ఆలయ ఈవో రమాదేవి ఈ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. పోలీస్, ఎస్పీఎఫ్ సిబ్బంది పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుంది. హుండీ ద్వారా వచ్చిన ఆదాయం గణనీయంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## కార్తీక మాసం సందర్భంగా వేములవాడ భీమేశ్వరాలయానికి భక్తుల జాతర



**వేములవాడ అక్టోబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ: కార్తీక మాసం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఆలయ అధికారులు భారీ భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.

## జన వికాస సేవలు అభినందనీయం..

**జమ్మికుంట, అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):**జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం లో భాగంగా శుక్రవారం పత్తి మార్కెట్ సమీపంలోని సంస్థ కార్యాలయ ఆవరణలో అనాధ వృద్ధులకు బట్టలు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ లు పాల్గొని మాట్లాడారు. స్వంత పిల్లలే తల్లిదండ్రులను సరిగ్గా చూడని ఈ రోజుల్లో జన వికాస అనాధ వృద్ధుల ఆలన పాలన బాగోగులు చూడడం అభినందనీయమని కొనియాడారు. బాలవికాస సెంటర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ అమూల్య సంస్థ కార్యక్రమాలను వివరించారు. సంస్థ ఆధ్వర్యంలో 550 అనాధ వృద్ధులు ఉండగా జమ్మికుంట పట్టణ




పరిధిలో 40 మంది ఉన్నారని వారికి సంవత్సరానికి ఒకసారి నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందని తెలిపారు. దాతల సహాయ,సహకారాలతోనే ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమతి అనే మహిళ తన తల్లి జ్ఞాపకార్థం ఐదువేలు, ఆబాది జమ్మికుంటకు చెందిన అయాజ్ ఖాన్ తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా పదివేలు విరాళంగా ఇచ్చారు.ద్రావిడ కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాగ్గేయ కారుడు రామంచ భరత్ తన తల్లి జ్ఞాపకార్థం ఐదువేలు విరాళంగా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీమతి అనే మహిళ తన శక్తికి మించి 5 వేల రూపాయలు విరాళం ఇవ్వడం పట్ల మున్సిపల్ కమిషనర్ చలించిపోయారు. ప్రముఖ వెల్ నెస్ కోచ్, ఎంతోమంది మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సత్యవతి, అంబాల లతా ప్రభాకర్ , ఉమా రాణి, రజిత జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్



**వేములవాడ అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)** తన చిన్ననాటి మిత్రుడు వెంకటేష్ వివాహానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఓదెల నరేష్ కొత్తపల్లి లోని దేవి గార్డెన్ లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు తదనంతరం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన చిత్రపటాన్ని బహుకరించారు వెంకటేష్%డ%స్రవంతి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని వేములవాడ రాజన్నను మనస్ఫూర్తిగా ఓదెల నరేష్ కోరుకున్నాడు ఓదెల నరేష్ వెంట తన మిత్రుడు వెలిచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ అక్టోబర్ 24(మన వార్త ప్రతినిధి)**ఈనెల 25,26 తేదీల్లో హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచించారు. పదవ తరగతి నుంచి ఎంబీఏ వరకు చదివి, 18-40 ఏళ్లలోపు వయసు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే తమ వెంట ఐదు సెట్లు రెస్యూమ్ లు తీసుకుని జాబ్ మేళాకు రావాలన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

## వంగర గురుకుల విద్యార్థిని ఆత్మహత్య హుజురాబాద్‌లో ఉద్రిక్తత...

**-మృతదేహంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ధర్నా...**
**-రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా డిమాండ్...**

**జమ్మికుంట/హుజురాబాద్,అక్టోబర్ 24( మన వార్త ప్రతినిధి):**భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల హాస్టల్ లో పదవ



తరగతి చదువుతున్న శ్రీ వర్షిత ఆత్మహత్య ఘటనతో శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత మృతదేహానికి హుజురాబాద్ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయిన వెంటనే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరసన మార్గాన్ని ఎంచుకున్నారు. ఎమ్మెల్యే స్వయంగా మృతదేహాన్నీ మోసుకుంటూ ఆసుపత్రి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చారు. అనంతరం చౌరస్తాలో మృతదేహాన్ని ఉంచి బైఠాయించి ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... గురుకుల పాఠశాలల నిర్వహణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అమాయక గురుకుల విద్యార్థులు బలవుతున్నారని మండిపడ్డారు. శ్రీ వర్షిత కుటుంబానికి తక్షణమే రూ. 1 కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఆత్మహత్యకు గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన గురుకుల ప్రిన్సిపాల్, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ హామీతో ధర్నా విరమణ.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి, డిమాండ్లను తెలియజేయగా, కలెక్టర్ ఈ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ హామీతో ఎమ్మెల్యే ధర్నాను విరమించారు. అనంతరం మృతదేహంతో రాంపూర్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ. 50 వేలు అందజేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.?మృతురాలు శ్రీ వర్షిత తండ్రి వనం తిరుపతి ఫిర్యాదు మేరకు వంగర పోలీసులు కేసు నమోదు చేశారు. తన కుమార్తె ఆత్మహత్యకు స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది ఒత్తిడి కారణమని ఆయన ఆరోపించారు. విద్యార్థి, ప్రజా సంఘాలు సైతం తక్షణమే విచారణ, ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశాయి.

## ఇల్లంతకుంట సిద్దిపేట రవాణా సమస్య పరిష్కారానికి వినతి పత్రం...



**-ప్రజల సమస్యలను రవాణా శాఖ మంత్రిని సరిచేయమని కోరారు...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని ప్రజల రవాణా సమస్యలను పరిష్కరించేందుకు బట్టి భరత్,తీగలు నిఖిల్ అనే యువకులు రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం సమర్పించారు.వినతిపత్రం,లోఇల్లంతకుంట నుండి సిద్దిపేటకు ప్రయాణించే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి,ఇల్లంతకుంట%-%చిన్నకోడూర్ మార్గం ద్వారా రోజు 4 ట్రిప్స్ కోసం ఆర్టీసీ బస్సు సర్వీస్ మంజూరు చేయమని కోరారు.స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులు,ఉద్యోగులు,వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని,ఈ బస్సు సర్వీస్ ఏర్పాటు అయితే వేలాది మందికి సౌలభ్యం కలుగుతుందని వారు వివరించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖ అధికారులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సదరు చర్యలో సిద్దిపేట డిపో మేనేజర్ కు కూడా వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బట్టి భరత్,తీగల నిఖిల్ ప్రజల సమస్య పరిష్కారానికి మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణగిరిలో 375 జంటలకు సామూహిక షష్టిపూర్తి మహోత్సవం...



**-పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ యాదాద్రి తిరుమల ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కార్తీక మాసం సందర్భంగా సామూహిక షష్టిపూర్తి మహోత్సవము అంగరంగ స్వామివారి కల్యాణ మండపంలో 375 జంటల దంపతులు పాల్గొన్నారు. ఇంతకుముందు శ్రీవారి సన్నిధిలో లక్ష్మి మంటపంలో ఉదయం సకల పుణ్య ప్రాప్తి కొరకు , కార్తీక దామోదర హవనమును నిర్వహించారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం పితృ దేవతలకు సద్గతి ప్రాప్తి కొరకు ధ్వజస్థంభం పై ఆకాశ దీపం వెలిగించారు. సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవను ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.



# నువ్వుల నూనె ప్రయోజనాలు..



నువ్వులకు వంటల్లో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. వీటితోని ప్రత్యేకమైన వంటకాలు కూడా చేస్తుంటారు. వేసవి వచ్చింది మరీ మీరు పచ్చళ్లు పిండి వంటలు అంటూ ఏమైనా స్పెషల్స్ చేశారా?మరి ఈ వంటకాలకు ఎక్కువగా ఏ నూనెను వాడుతారు?. అయినా వేరే నూనెను ఎందుకు వాడుతారు? నువ్వుల నూనె ఉంది కదా. పచ్చళ్లు అనగానే అందరికీ గుర్తొచ్చేది నువ్వుల నూనె కదా. అద్భుతమైన రుచితోపాటు, ఏడాది పాటు నిల్వ ఉండే పచ్చళ్ల కోసం నువ్వుల నూనెను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు.మన కాలంలోనే కాదు అమ్మమ్మల కాలం నుంచే ఈ నువ్వుల నూనె ఆనవాయితీగా వస్తుంది. మరీ ముఖ్యంగా ఎదిగే అమ్మాయిలకు, బాలింతలకు నువ్వులతో చేసిన వంటకాలను, పదార్థాలను తినిపిస్తుంటారు. పచ్చి బాలింత నుంచి ఆరు నెలల వరకు కూడా నువ్వుల నూనెతో వండిన ఆహారాలను అందిస్తారు. అంటే ఏ రేంజ్ లో నువ్వుల నూనెకు ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోండి. ఇక పండుగలు పబ్బాలు వచ్చాయంటే నువ్వుల నూనెతో చాలా వంటకాలు చేస్తుంటారు కదా. మరి మీ ఇంట్లో కూడా ఇవే ఉపయోగిస్తారా? మరో విషయం ఏంటంటే.. ఈ నువ్వుల నూనె ఆరోగ్యానికి మాత్రమే కాదు అందానికి కూడా మెరుగైన ప్రయోజనాలను అందిస్తుందట. ఈ నువ్వులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయనే విషయం తెలిసిందే. గుండె జబ్బులు, మధుమేహం, ఆర్థరైటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. ఇక ఈ నూనె సౌందర్యపోషణలోనూ ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. నువ్వుల నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, ఓమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ, ఈ కాల్షియం, జింక్, ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. అయితే నువ్వుల గింజలలో ఫైబర్ కూడా ఉంటుంది. క్రమం తప్పకుండా నువ్వులు తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ , ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించుకోవచ్చు. కండరాల నుంచి హార్మోన్ల వరకు ప్రోటీన్ చాలా అవసరం. ఇక ఈ కొరతను నువ్వుల ద్వారా తీర్చుకోవచ్చు. మరి తెలుసుకున్నారు కదా నువ్వుల నూనెతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో సో కాస్త మీ డైట్ లో ఈ నూనెను ఉపయోగించండి.

# రోజుకు ఎన్ని అడుగులు నడవాలి..?



నడవడం చాలా మందికి ఇష్టం. భాగస్వామితో కలిసి నడుస్తుంటే ఆ నడక మరింత హ్యాపీగా అనిపిస్తుంది కదా. ఇక ఈ నడక.. మిగతా వాటితో పోలిస్తే తేలికైన వ్యాయామం కూడా అవుతుంది.మనం వేసే ప్రతి అడుగు ఆరోగ్యదాయని అని, మన ఆయుష్షును పెంచుతుందని ఇప్పటికే ఎన్నో సార్లు ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతకీ ఆరోగ్యకర జీవనానికి రోజుకు ఎన్ని అడుగులు వేయాలి? అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆ విషయం ఇప్పుడు తెలుసుకుందాం. ఈ విషయం కోసం దాదాపు 2.26లక్షల మందితో 17 వేర్వేరు పరిశోధనలు జరిపారు. అయితే వేసే అడుగుల సంఖ్యను బట్టి విభిన్న ప్రయోజనాలుంటాయని వివరించారు పరిశోధకులు. "రోజుకు దాదాపు 4వేల అడుగులు నడిస్తే అకాల మరణాలకు అరికట్టవచ్చుట. ఇది అల్జీమర్స్, డిమెన్షియా వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. అధికబరువు/ఊబకాయం, డయాబెటిస్ వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. 2337 అడుగులతో గుండె సంబంధిత జబ్బులతో మరణించే అవకాశాలు తగ్గుతాయి అని తెలిపింది పరిశోధన. ఇక రోజుకు వెయ్యి అడుగులు నడిస్తే గుండె జబ్బులను 15 శాతం తగ్గించవచ్చుట. 500 అడుగులు పెంచితే.. అవి ఏడు శాతం మేర తగ్గుతాయి. ఇక మరో విషయం ఏంటంటే..60 ఏళ్లు పైబడినవారు రోజుకు ఆరు వేల అడుగుల నుంచి 10 వేల అడుగులు నడిస్తే అకాల మరణాల ముప్పు 42 శాతం తగ్గుతుంది"అంటున్నారు పరిశోధకులు. రోజు ఎంత సేపు నడవాలి? ఎన్ని అడుగులు నడవాలి అనే విషయంపై స్పష్టత లేదు. ఎంత ఎక్కువ నడిస్తే అంత మంచి లాభాలుంటాయి. మెరుగైన ప్రయోజనాల కోసం 8వేల నుంచి 10వేల అడుగులు నడవడం అనేది ఉత్తమం అంటున్నారు నిపుణులు. వీలైనంత ఉత్తేజంగా ఉండాలట. వ్యాయామాన్ని ఆస్వాదించండం నేర్చుకోవాలి.

# డయాబెటిక్ పేషెంట్లకు అలర్ట్..



కొబ్బరి నీళ్ళు తాగడం ఆరోగ్యానికి మంచిదని వైద్య నిపుణులు ఎల్లప్పుడూ చెబుతుంటారు.. ఎందుకంటే ఇది సహజమైన పానీయం.. టెట్రాప్యాక్‌లు లేదా సీసాలలో ప్యాక్ చేసిన జ్యూస్‌లు..శీతల పానీయాల కంటే ఇది చాలా మంచిది. గ్రామాలతో పాటు నగరాల్లోనూ దీన్ని ఎంతో ఇష్టంగా తీసుకుంటారు. ఇవే కాకుండా సముద్ర తీరానికి విహారయాత్రకు వెళ్లినప్పుడల్లా ఈ డ్రింక్ తాగుతుంటారు.. లేత లేదా ముదురు కొబ్బరి నీరు మనల్ని హైడ్రేట్ చేసి తక్షణ శక్తిని ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు..అయితే మధుమేహ రోగులు కూడా కొబ్బరి నీటిని తాగవచ్చా? లేదా..? అనే సందేహం తరచూ తలెత్తుతుంటుంది. కొబ్బరి నీళ్లలో సహజమైన చక్కెర ఉంటుంది.. కొంచెం తీపిగా ఉంటుంది కాబట్టి, డయాబెటిక్ పేషెంట్లు దీనిని తాగడానికి ఎప్పుడూ భయపడిపోతుంటారు. అయితే.. షుగర్ పేషెంట్లు కొబ్బరి నీరు తాగితే ఏమవుతుంది..? మంచిదా..కాదా..? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకోండి.. డైటీషియన్ల ప్రకారం.. పాల కంటే కొబ్బరి నీటిలో ఎక్కువ పోషకాలు లభిస్తాయి. ఇందులోని కొవ్వు పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.. క్రమం తప్పకుండా తీసుకునే వ్యక్తులు వారి శరీరంలో పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం.. యాంటీఆక్సిడెంట్లను పొందుతారు. లేత కొబ్బరి నీరు త్రాగడం ద్వారా, శరీరం నుండి టాక్సిన్స్ తొలగిపోతాయి.. ఇది అనేక వ్యాధుల ప్రమాదాన్ని నివారిస్తుంది. డయాబెటిక్ పేషెంట్లు కొబ్బరినీళ్లు తాగవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ సహజ పానీయాన్ని ప్రతిరోజూ తాగితే.. ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. లేత కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లను తాగడం వల్ల శరీరంలో నీటి లోపం తొలగిపోయి అద్భుతమైన శక్తిని కూడా అందిస్తుంది.

# ఒక్కసారిగా మద్యం మానేస్తే..!



మద్యానికి అలవాటు పడ్డవారు అకస్మాత్తుగా తాగడం మానేస్తే వారి శరీరంలో పలు మార్పులు సంభవిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న మద్యం ధరల కంటే శరీరం మీద మద్యం చూపించే ప్రభావం చాలా ఎక్కువ. మద్యం వల్ల అనారోగ్యానికి గురైతే ఏమాత్రం ఆలోచించకూడదు. వెంటనే వైద్యులను సంప్రదించాలి. మద్యం రోజూ తాగినా.. అప్పుడప్పుడూ తాగినా.. అది శరీరంలోని కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మద్యం తాగిన తర్వాత అది నేరుగా పొట్టలోకి వెళ్లి మూత్రం రూపంలో శరీరాన్ని వదిలి వెళుతుందని చాలా మంది భావిస్తారు. అది శరీరంలోకి వెళ్లిన తర్వాత అవయవాల మీద ఎలాంటి ప్రభావం చూపుతుందనే దానిపై చాలా మందికి అవగాహన ఉండదు. ఆల్కహాల్ తాగిన తర్వాత అది పొట్టలోని చిన్న పేగులోకి వెళుతుంది. అక్కడ అది అల్డిహైడ్స్ అనే రసాయనంగా విడిపోతుంది. పొట్ట, పేగుల్లోని రక్తం లివర్ ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంది. కాలేయం మనం తిన్న ఆహారంలో పోషకాలను వేరు చేసి రక్తంలో కలిపి, ఆ రక్తాన్ని శరీరంలోని ఇతర భాగాలకు సరఫరా చేస్తుంది. అలాగే ఆహారంలో పనికిరాని వాటిని వేరు చేసి మలం, మూత్రం రూపాల్లో బయటకు పంపిస్తుంది. అల్డిహైడ్ చాలా ప్రమాదకరమైనది. ఇది రక్తం ద్వారా కాలేయానికి చేరుకుని కాలేయాన్ని దెబ్బ తీస్తుంది. అందుకే మీరు తక్కువ కాలంలో ఎక్కువ ఆల్కహాల్ తాగితే శరీరంలో అల్డిహైడ్ల పరిమాణం పెరుగుతుంది. దీంతో కాలేయం పని చేయడం ఆపేస్తుంది. మద్యం తాగడం వల్ల మానసికంగా, శారీరకంగా ప్రభావం పడుతుంది. అయితే అకస్మాత్తుగా మద్యం మానేయడం వల్ల కొంతమందిలో తీవ్రమైన సమస్యలు కనిపిస్తాయి. దీన్ని విత్‌డ్రాయల్ సిండ్రోమ్ అంటారు. మద్యం హఠాత్తుగా మానేసిన తర్వాత కొంతమందిలో టెన్షన్, ప్రకంపనలు, అలసట కనిపిస్తాయి. అదే సమయంలో కొన్నేళ్ల నుంచి మద్యం తాగుతూ, హఠాత్తుగా మానేస్తే మానసిక సమస్యలు తలెత్తవచ్చని వైద్యులు తెలిపారు. కొంతమంది మద్యం తాగడం మానేసిన తర్వాత వారికి చెవుల్లో పెద్ద పెద్ద శబ్దాలు వినిపిస్తుంటాయి. ఎవరో తమను పిలుస్తున్నట్లు అనిపిస్తుంది. దీన్నే ఆల్కహాల్ ప్రేరేపిత భ్రాంతి అంటారు. ఏళ్ల తరబడి మద్యం తాగుతూ ఏదో ఒక కారణంతో హఠాత్తుగా మానేసినవారిలో మూడు రోజుల్లో మానసిక సమస్యలు తలెత్తుతాయి. అయోమయం, కోపం, తమ ముందు ఏముందో తెలియని పరిస్థితుల్లోకి జారి పోతారు.

# నేరేడు పండ్ల ప్రయోజనాలు..



వేసవి ముగింపు దశకు చేరుకుంది. ఈ క్రమంలో అప్పుడప్పుడు చిరుజల్లులు పడుతూ కాస్త చల్లదనాన్ని కలిగిస్తాయి. ఈ సమయంలో కొన్ని సీజనల్ ఫ్రూట్స్ మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది.అవి తినడం వల్ల మానవ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. కానీ కొందరు ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తినడానికి సంకోచిస్తుంటారు. అయితే మే, జూన్, జూలై నెలల్లో మార్కెట్‌లో ఎక్కడ చూసినా నల్లగా నిగనిగలాడుతూ నేరేడు పండ్లు దర్శనమిస్తుంటాయి. వాటిని బ్లాక్ బెర్రీ అని పిలుస్తుంటారు. కానీ ఆ పేరు ఎక్కువ మందికి తెలియదు కాబట్టి నేరేడు పండ్లు అంటేనే తొందరగా గుర్తొస్తుంటాయి. తీపి, వగరు కలిపి వెరైటీ టేస్‌తో ఉండే నేరేడు పండ్లు ఆరోగ్యానికి చాలా లాభాలను కలిగిస్తాయి. కానీ కొందరు వగరుగా ఉంటాయని తినడానికి పెద్దగా ఇష్టపడరు. అయితే నేరేడు పండ్లు తినడం వల్ల చాలా రకాలు ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ప్రోటీన్, కార్బొహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, సోడియం, విటమిన్ సీ, థయామిన్, పొటాషియం రైబోఫ్లేవిన్, విటమిన్ బీ 6, విటమిన్ ఏ, అనేక వ్యాధులను తగ్గిస్తాయి. నేరేడు పండ్లు యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌లో పోరాడి క్యాన్సర్ కణాలను వృద్ధి చెందకుండా అడ్డుకుంటాయి. అలాగే శ్వాస నాళాలు, ఊపిరితిత్తులను శుభ్రపరిచి పలు సమస్యలు రాకుండా కాపాడుతాయి.డయాబెటిస్‌తో బాధపడేవారు తినడానికి నేరేడుపండ్లను ఎంచుకోవడం మంచిది. ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ తక్కువగా ఉండి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉండటానికి సహాయపడతాయి.ఈ పండ్లలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచి అనారోగ్య సమస్యలు రాకుండా చేస్తాయి. అంతేకాకుండా నోటి ఇన్ఫెక్షన్లను అడ్డుకుంటాయి. ఇటీవల కాలంలో చాలా మంది ఎక్కువగా కూర్చుని పని చేయడం వల్ల అధికంగా బరువు పెరిగిపోతున్నారు. కానీ మళ్లీ నాజుకుగా తయారవడానికి నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు నేరేడు పండ్లు తినడం మంచిది. ఇందులో ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది.ఆరోగ్య ప్రయోజనాలున్నాయని నేరేడు పండ్లను అతిగా తినడం కూడా ఆరోగ్యానికి హానికరం. కాబట్టి మోతాదులో తీసుకోవడం మంచిది. అలాగే ఏవైనా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు వైద్యులను సంప్రదించి తినాలి.

# ఇందులో దాచడానికి ఏమీ లేదు

## అమ్మ సలహా తీసుకున్నా



ప్లాస్టిక్ సర్జరీపై జాన్వీ కపూర్ స్పందన: 'ఇందులో దాచడానికి ఏమీ లేదు.. అమ్మ సలహా తీసుకున్నా' ముంబై, అక్టోబర్ 24, 2025 : బాలీవుడ్ యువ నటి, దివంగత శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తన అందం గురించి తరచూ వినిపించే ప్లాస్టిక్ సర్జరీ పుకార్లపై తాజాగా స్పందించారు. 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే ఒక టాక్ షోలో పాల్గొన్న ఆమె ఈ విషయంలో పూర్తి పారదర్శకతను ప్రదర్శించారు. అసలు విషయం దాచను:జాన్వీ మాట్లాడుతూ.. "అందంగా కనిపించడానికి ఏదైనా సర్జరీ చేయించుకున్నారా అనే ప్రశ్నను నేను దాచదలుచుకోలేదు. నేను కొన్ని కాస్మెటిక్ మెరుగులు (ఎన్‌హాన్స్‌మెంట్లు) చేసుకున్నాను. అయితే, అవన్నీ చాలా తెలివిగా, జాగ్రత్తగా ఆలోచించి తీసుకున్న నిర్ణయాలే" అని తెలిపారు. శ్రీదేవి మార్గదర్శకత్వం:తన నిర్ణయం వెనుక తన తల్లి శ్రీదేవి సలహా, మార్గదర్శకత్వం ఉందని జాన్వీ వెల్లడించారు. "నేను ఏదైనా మార్పు చేసుకోవాలనుకున్నప్పుడు, 'అది నీకు నిజంగా అవసరమా? నువ్వు సంతోషంగా ఉండటానికి మాత్రమే చేయించుకో' అని అమ్మ ఎప్పుడూ చెప్పేవారు. అమ్మ సలహా ప్రకారమే నేను వ్యవహరించాను" అని జాన్వీ పేర్కొన్నారు. పుకార్లపై ఆగ్రహం:ముఖ్యంగా, కొందరు తనపై 'బఫెలో-ప్లాస్టీ' వంటి అసంబద్ధమైన ఆరోపణలు చేస్తూ వీడియోలు చేయడాన్ని ఆమె తప్పుబట్టారు. "యువతులు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని చూసి ఆందోళన చెందకూడదు. నేను ఈ విషయంలో పారదర్శకంగా ఉండాలనుకుంటున్నాను. ఎవరికి ఇష్టమైన విధంగా వారు ఉండవచ్చు, అదే సంతోషం" అని జాన్వీ కపూర్ స్పష్టం చేశారు. యువత అవాస్తవ సౌందర్య ప్రమాణాలకు లొంగకూడదని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఆమె కోరారు. ప్రస్తుతం జాన్వీ తెలుగులో ఎన్టీఆర్ సరసన లి'దేవర'లితో పాటు రామ్ చరణ్‌తో కలిసి మరో సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారు.

# 'కే-ర్యాంప్' స్పందన: విరామపు మలుపు అద్భుతం




హైదరాబాద్, అక్టోబర్ 24, 2025 : యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం లి'కే-ర్యాంప్'లికు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. దర్శకుడు జైన్స్ నాని రూపొందించిన ఈ చిత్రంపై సామాజిక మాధ్యమాల్లో (సోషల్ మీడియా) విస్తృతంగా చర్చ జరుగుతోంది. సినిమా విరామానికి (ఇంటర్వెల్‌కు) ముందు వచ్చే కీలకమైన మలుపు (ట్విస్ట్) ఉత్తేజకరంగా ఉందని, ప్రేక్షకులు ఆశ్చర్యపోయారని చాలామంది పేర్కొన్నారు. కథనం మొత్తాన్ని మలుపు తిప్పే ఆ సన్నివేశం అద్భుతంగా పండిందని అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఈ చిత్రంలో తండ్రీకొడుకుల మధ్య ఉండే అనుబంధాన్ని (సెంటిమెంట్) చూపించిన విధానం ప్రేక్షకులను కదిలించిందని చెబుతున్నారు. సీనియర్ నటులు చేసిన నాన్న పాత్ర, హీరోతో కలిసి వచ్చే భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పతాక సన్నివేశాల్లో (క్లైమాక్స్‌లో) ఈ నాన్న సెంటిమెంట్ గట్టిగా తగిలిందని, కన్నీళ్లు వచ్చాయని కొందరు నెటిజన్లు రాశారు. హాస్యం, కుటుంబ అనుబంధాల మేళవింపుతో ఈ చిత్రం వారాంతానికి (వీకెండ్‌కు) మంచి వినోదాన్ని అందిస్తోందని, కిరణ్ అబ్బవరం నటన, శక్తి కూడా సినిమాకు బలాన్ని ఇచ్చాయని అభిమానులు పేర్కొంటున్నారు. మొత్తంగా, 'కే-ర్యాంప్' వినోదం, అనుబంధాల కలయికతో పండగకు సరైన చిత్రంగా నిలిచిందని టాక్ వినిపిస్తోంది.

# ఓటీటీలో పరమ్ సుందరి



హైదరాబాద్, అక్టోబర్ 24, 2025 : బాలీవుడ్‌లో ఇటీవల విడుదలై, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. యువ తారలు సిద్ధార్థ్ మల్హోత్రా మరియు జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, నేటి నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఉచితంగా ప్రసారం అవుతోంది. తుషార్ జలోటా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ సినిమా, దేశంలోని రెండు విభిన్న ప్రాంతాలకు చెందిన యువతీ యువకుల మధ్య నడిచే అందమైన ప్రేమకథగా తెరకెక్కింది. ఢిల్లీకి చెందిన సంపన్న కుటుంబానికి చెందిన, సరదాగా తిరిగే యువకుడు పరమ్ (సిద్ధార్థ్ మల్హోత్రా) ఒక పెట్టుబడి వ్యవహారం నిమిత్తం కేరళ వెళ్తాడు. అక్కడ ఒక హోమ్‌స్టేను నడుపుకునే, సాంప్రదాయ విలువలు కలిగిన యువతి సుందరి (జాన్వీ కపూర్) పరిచయమవుతుంది. పూర్తిగా భిన్నమైన వీరిద్దరి జీవితాలు ప్రేమాయణంలో ఎలా ముడిపడ్డాయి, వారి మధ్య సాంస్కృతిక భేదాలు ఎలాంటి హాస్యాన్ని, భావోద్వేగాలను సృష్టించాయన్నది ఈ చిత్ర ప్రధాన కథాంశం. 'పరమ్ సుందరి' చిత్రంలో సిద్ధార్థ్, జాన్వీల మధ్య ఉండే సరికొత్త జోడి ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ముఖ్యంగా కేరళ అందాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించిన అద్భుతమైన చిత్రీకరణ, మరియు ఆహ్లాదకరమైన సంగీతం ఈ సినిమాకు అదనపు ఆకర్షణలు. ఆగస్టులో థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మిశ్రమ స్పందనలు పొందినప్పటికీ, ఓటీటీ విడుదల కోసం చాలా మంది సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇంతకుముందు అద్దె పద్ధతిలో మాత్రమే చూడగలిగే ఈ సినిమా, నేటి నుంచి అమెజాన్ ప్రైమ్ సభ్యులందరికీ ఎటువంటి అదనపు రుసుము లేకుండా ఉచితంగా అందుబాటులోకి వచ్చింది. ఈ వారాంతంలో (వీకెండ్‌లో) నార్త్, సౌత్ నేపథ్యాల మేళవింపుతో కూడిన ఈ ఆహ్లాదకరమైన ప్రేమకథను ఇంట్లో కూర్చుని చూసే అవకాశం ప్రేక్షకులకు లభించింది. ఈ చిత్రంలో సంజయ్ కపూర్ వంటి సీనియర్ నటులు కూడా కీలక పాత్రల్లో నటించారు.

# 'ఓజీ' ఓటీటీలోకి ఎంట్రీ:

## నెట్‌ఫ్లిక్స్‌లో పవన్ కళ్యాణ్ యాక్షన్ సునామీ!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ యాక్షన్ చిత్రం 'వారు అతన్ని ఓజీ అంటారు' (ఓజీ) ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబర్ ఇరవై ఐదున (25) థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఈ గ్యాంగ్‌స్టర్ కథాంశం, అక్టోబర్ ఇరవై మూడు (23) నుండి ప్రముఖ అంతర్జాతీయ ప్రసార మాధ్యమం నెట్‌ఫ్లిక్స్లో ప్రసారం అవుతోంది. 'సాహో' దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ సినిమాలో, పవన్ కళ్యాణ్ 'ఓజస్ గంభీర' అనే మాజీ గ్యాంగ్‌స్టర్ పాత్రలో అద్భుతంగా నటించారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడి పాత్ర పోషించారు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, కన్నడం, మలయాళం మరియు హిందీ భాషల్లో సైతం ప్రసారం అవుతోంది. థియేటర్లలో పెద్ద విజయాన్ని అందుకున్న ఈ సినిమాను, ఇప్పుడు తమ ఇంటి వద్దే చూసే అవకాశం రావడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భారీ వసూళ్లను సాధించిన ఈ చిత్రం, డిజిటల్ మాధ్యమంలోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

# భారీ విజయం సాధించిన భారత మహిళా జట్టు




సెమీస్ దిశగా దూసుకెళ్తున్న టీమ్ ఇండియా

దక్షిణాఫ్రికా, అక్టోబర్ 24, 2025 మహిళల వన్డే ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా అద్భుతమైన విజయాన్ని సాధించింది. న్యూజిలాండ్‌పై జరిగిన కీలక పోరులో భారత మహిళా జట్టు 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో స్మృతి మంధాన మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఆరంభం నుంచే జట్టు ఇన్నింగ్స్‌ను స్థిరంగా నడిపిస్తూ 96 పరుగులతో మెరిసింది. ఆమెకు తోడు హర్మన్‌ప్రీత్ కౌర్ 62 పరుగులు చేయడం జట్టుకు బలాన్ని ఇచ్చింది. ఈ ఇద్దరి భాగస్వామ్యం భారత్‌కు బలమైన స్కోరు అందించింది. తరువాత బౌలింగ్ విభాగంలో రేణుకా సింగ్, దీప్తి శర్మ అద్భుత ప్రదర్శన కనబరిచారు. రేణుకా తన వేగం, లైన్ అండ్ లెంగ్త్‌తో కివీస్ బ్యాటర్లను ఇబ్బందికి గురి చేసింది. మరోవైపు దీప్తి స్పిన్ బౌలింగ్‌తో మధ్యలో కీలక వికెట్లు తీసి మ్యాచ్ గెలుపుకు దారి వేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లు సవాలు చేయడానికి ప్రయత్నించినా, భారత్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేయడం వల్ల వారు నిలదొక్కుకోలేకపోయారు. ఈ విజయంతో భారత జట్టు సెమీఫైనల్ అవకాశాలను దాదాపుగా ఖరారు చేసుకుంది. గత మ్యాచ్‌లో ఇంగ్లండ్‌పై ఓటమి తర్వాత వచ్చిన ఈ విజయంతో జట్టులో మళ్లీ నమ్మకం పెరిగింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ, "జట్టు కలసికట్టుగా ఆడింది. ఈ విజయంతో మా ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది" అని తెలిపింది. ఇప్పుడు జట్టు తదుపరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కోనుంది. ఆ మ్యాచ్ ఫలితం ఫైనల్‌లోకి అడుగుపెట్టే అవకాశాలను నిర్ణయించనుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com